క్లుప్తంగా

18వ రోజూ కొనసాగిన సమ్మె



నిరసన తెలుపుతున్న అభ్యర్థులు

ఆసిఫాబాద్‌రూరల్: సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె కొనసాగింది. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట చేస్తున్న సమ్మె గురువారం నాటికి 18వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ సమగ్ర శిక్షలో కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్నవారికి సమాన పనికి సమానం వేతనం లేక కుటుంబాలను పోషించుకోలేని పరిస్థితి ఉందన్నారు. ఎంఈవో మనుకు కుమార్ సమ్మెకు మద్దతు తెలిపి రూ.3 వేలు ఆర్థికసాయం అందించారు. సంఘం కోశాధికారి నగేష్, నాయకులు సంతోష్, రమేష్, మోహన్, సందీప్, మహేష్, సంతోష్, నగేష్, ధర్మయ్య, శ్రీనివాస్, రవి తదితరులు ఉన్నారు.

వర్షంలోనూ కొనసాగిన సమ్మె

కాగజ్‌నగర్‌టౌన్: తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ మున్సిపాలిటీ కార్యాలయం ముందు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం 11వ రోజూ చేరింది. వర్షం కురుస్తున్న సమయంలోనూ కార్మికులు సమ్మెను కొనసాగించారు.

20 నుంచి ఉచిత శిక్షణ

కాగజ్‌నగర్‌టౌన్: కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బీఎస్సీ, ఎస్టీటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఈనెల 20 నుంచి శిక్షణ తరగతులు ఉంటాయని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బ్యాంకు సేవలపై అవగాహన



మాట్లాడుతున్న బ్యాంక్ మేనేజర్ జాన్

కాగజ్‌నగర్‌రూరల్: మండలంలోని చింతగూడ గ్రామంలో టీజీబీ ఆధ్వర్యంలో బ్యాంకు సేవలపై గురువారం అవగాహన కల్పించారు. బ్యాంకు మేనేజర్ జాన్ మాట్లాడారు. వినియోగదారులకు టీజీబీ మెరుగైన సేవలందిస్తోందన్నారు. రైతులకు రుణాలు సైతం అందజేస్తోందన్నారు. అదేవిధంగా ఆర్థిక నేరాలపై అవగాహన కల్పించారు. తమప్రాంతం వెనుకబడి ఉందని, బ్యాంకు రుణాలు అందజేసి తోడ్పాటు అందజేయాలని తెలంగాణ మహర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాడిదీపక్, చింతపురి మల్లేశ్ కోరారు. కార్యక్రమంలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

కళాశాలలో హిందీ దినోత్సవం



హిందీ అధ్యాపకుడిని సన్మానిస్తున్న కళాశాల సిబ్బంది

దహెగాం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం హిందీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా హిందీ అధ్యాపకుడు ఆనంద్‌ను తోటి అధ్యాపకులు, విద్యార్థులు సన్మానించారు. ప్రిన్సిపాల్ అమరేందర్ మాట్లాడుతూ హిందీ అవశ్యకతను విద్యార్థులకు వివరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి నోముల చంద్రశేఖర్, అధ్యాపకులు గణపతి, మహేందర్, బావాజి, మధుకర్, మోహన్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

గణేశ్ మండపాలకు అనుమతి తీసుకోవాలి

సిర్పూర్(టి): మండలకేంద్రంతోపాటు గ్రామాల్లో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేయనున్న గణేశ్ మండపాల నిర్వహణకు అనుమతి తీసుకోవాలని ఎస్సై డికొండ రమేశ్ ఓ ప్రకటనలో సూచించారు. విద్యుత్ శాఖ అనుమతి, మైక్ అనుమతి కోసం మీసేవా కేంద్రాల్లో నిర్వాహకులు దరఖాస్తు చేసి డీడీలు చెల్లించాలని పేర్కొన్నారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి అనుమతి పొందాలని వివరించారు. ఆన్‌లైన్‌లో విగ్రహ ఏర్పాటుకు దరఖాస్తులు చేసుకొని అనుమతి తీసుకోవాలని సూచించారు. అనుమతులతో సిర్పూర్(టి) పోలీసుస్టేషన్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.



కెరమెరి: సాకడలో ఆంజనేయాలయం చుట్టూ మహిళల ప్రదక్షిణ



వాంకిడి: హనుమాన్ మందిర్ వద్ద ఊరేగింపులో పాల్గొన్న అధికారులు

ఘనంగా పొలాల పండుగ

కెరమెరి/ఆసిఫాబాద్‌రూరల్/దహెగాం/సిర్పూర్(టి)/పెంచికల్‌పేట్/జైనూర్/కౌటాల/వాంకిడి/రెబ్బెన: జిల్లావ్యాప్తంగా పొలాల అమావాస్య పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో రైతులు ఎద్దులను అందంగా అలంకరించారు. వాటిని శివాలయం, హనుమాన్, పోచమ్మ మందిరాల వద్దకు తీసుకెళ్లి పూజలు చేశారు. ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. అనంతరం తమ ఇళ్ల వద్దకు తీసుకెళ్లి పూజలు చేసి నైవేద్యాలు పెట్టి మొక్కులు చెల్లించారు. కెరమెరి, ఆసిఫాబాద్, దహెగాం, సిర్పూర్(టి), పెంచికల్‌పేట్, జైనూర్, కౌటాల, వాంకిడి, రెబ్బెన మండలాల్లో పండుగ సందడి నెలకొంది. సాయంత్రం అలంకరించిన ఎడ్లతో పాటు వ్యవసాయ పనిముట్లకు రైతులు పూజలు నిర్వహించి ఊరేగించారు. శుక్రవారం రైతులు బాడుగ పండుగ జరుపుకోనున్నారు.



కెరమెరి: తోరణం తెంపుతున్న గ్రామ పటేల్ నాగు



కౌటాల:ముత్తంపేట్‌లో ఎద్దులతో ఊరేగింపు



వీర్దండిలో ఎద్దులను అలకరించిన రైతు



కెరమెరి: పూజలు చేస్తున్న మహిళలు



ఆసిఫాబాద్‌రూరల్: పూజలు చేస్తూ..



కెరమెరి: ఇంటి దారి పడుతున్న ఎడ్లు



పెంచికల్‌పేట్ మండలం ఎల్లూర్‌లో..



సిర్పూర్(టి): ఎడ్లతో ఊరేగిస్తున్న రైతులు



కౌటాల: అలంకరించిన ఎడ్లతో రైతు

ముగిసిన శ్రావణ పూజలు



శివాలయంలో అభిషేకం చేస్తున్న భక్తులు



భజనలు చేస్తున్న భక్తులు

కెరమెరి: శ్రావణమాసం గురువారంతో ముగిసింది. నియోజకవర్గ వ్యాప్తంగా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు వ్రతాలు చేశారు. పలు ఆలయాల్లో అఖండ దీపారాధనలు కొనసాగాయి. ఈ మాసంలో ప్రతిరోజూ పూజలు చేస్తే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల నమ్మకం.

రోడ్డు ఇలా..నడిచేదెలా

కెరమెరి: మండలంలోని దేవాపూర్ పంచాయతీలోని ఖట్టిగూడ, కొలాంగూడ గ్రామాలకు వెళ్లే రోడ్డు బురదమయంగా మారింది. దీంతో ప్రజలు నడవలేకపోతున్నారు. గురువారం పలు గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో ఖట్టిగూడ రోడ్డంతా బురదగా మారింది. మహారాష్ట్రకు చెందిన ఓ వ్యక్తి కొలాంగూడకు బైక్‌పై వెళ్తుండగా బురదలో జారిపడ్డాడు. అధికారులు స్పందించి సీసీ రోడ్డు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



బురదరోడ్డు పై జారి పడ్డ వాహనదారుడు

18న గణపతి విగ్రహాల ప్రతిష్ఠాపన

కాగజ్‌నగర్‌టౌన్: ఈనెల 18న గణపతి విగ్రహాల ప్రతిష్ఠాపన ఉంటుందని హిందు ఉత్సవ సమితి అధ్యక్షుడు సింధం శ్రీనివాస్ అన్నారు. పట్టణంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గణేశ్ నవరాత్రులను శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు పట్టణంలోని పద్మశాలి భవన్‌లో జరిగే సమావేశానికి గణేశ్ మండపాల నిర్వాహకులు హాజరుకావాలని సూచించారు. సమావేశంలో డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, తాటి శ్రీనివాస్, సామల



మాట్లాడుతున్న శ్రీనివాస్

రాజన్న, శ్రీనివాస్, రాధాకృష్ణ, లక్ష్మణ్, దేశ్ముఖ్ శ్రీనివాస్, రమేశ్, గోరంట రామారావు, విజయ్ యాదవ్, అరుణ్ లోయ, ప్రవీణ్, శివ, శివాగౌడ్,

రేపు మండల స్థాయి పోటీలు

సిర్పూర్(టి): ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌లో భాగంగా మండలకేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలల్లో శనివారం మండల స్థాయి నాటకం, పోయం, పాటల పోటీలు నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి తహసీల్దార్ లలిత తెలిపారు. పట్టణ ఓటర్ల ప్రమేయం, నైతిక ఓటింగ్, స్వేచ్ఛ నిష్పక్షపాత ఎన్నికలు తదితర అంశాల్లో పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. మండలంలోని 9 నుంచి 12 (ఇంటర్) చదువుతున్న విద్యార్థులు పోటీల్లో పాల్గొనాలని కోరారు. ఇందులో ప్రతిభ కనబర్చినవారికి జిల్లా స్థాయికి ఎంపిక చేస్తారని పేర్కొన్నారు.

నాలుగో రోజూ అంగన్‌వాడీల సమ్మె



ఆసిఫాబాద్‌అర్బన్: గడ్డి తింటూ నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు



సిర్పూర్(టి): సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలు

ఆసిఫాబాద్‌అర్బన్: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీల టీచర్లు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. గురువారం నాటికి నాలుగవ రోజూ చేరింది. కలెక్టరేట్ ఎదుట గడ్డి తింటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతు అంగన్‌వాడీలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలన్నారు. నాయకులు బోగె ఉపేందర్, లోకేశ్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు వనిత, అంజలి, ధనలక్ష్మి, మంజుల, సులోచన, అరుణ, సువర్ణ, మమత తదితరులు ఉన్నారు.

రెబ్బెన: అంగన్‌వాడీ ఉద్యోగుల డిమాండ్లు ప్రభుత్వం నెరవేర్చాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం (సీఐటీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబాల ఓదెలు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు చేపట్టిన సమ్మెకు ఓదెలు మద్దతు తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు రాజేశ్వరి, ప్రమీల, బాలమ్మ, శ్యామల, సంధ్య, భారతి పాల్గొన్నారు.

కౌటాల: తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీల టీచర్లు వర్షంలో తడుస్తూ సమ్మెలో పాల్గొన్నారు. అంగన్‌వాడీ టీచర్లు శ్యామల, జీజాబాయి, ఇందు, సుందరి, లక్ష్మి, మహేశ్వరి, వందన, ఆయాలు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్‌టౌన్: తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సమ్మెకు బీఎస్పీ నాయకులు మద్దతు తెలిపారు. పట్టణ అధ్యక్షుడు నక్క మనోహర్, సిర్పూర్ నియోజకవర్గ ప్రధానకార్యదర్శి చునార్కర్ మహేష్, మండల అధ్యక్షుడు డోంగ్రే అరుణ్, పట్టణ ఉపాధ్యక్షుడు రేణుకుంట్ల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి మారుపాక శోభన్, నియోజకవర్గ నాయకులు తన్నీరు పోషం, యూసుఫ్ ఖాన్, చునార్కార్ సుధాకర్ సమ్మెలో కూర్చొన్నారు.

సిర్పూర్(టి): తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీల టీచర్ల సమ్మెకు సీఐటీయూ జిల్లా కమిటి సభ్యుడు వెలిశల కృష్ణమాచారి మద్దతు తెలిపారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించే వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేస్తామన్నారు. సిర్పూర్(టి) ఐసీడీఎస్



పెంచికల్‌పేట్‌లో..



చింతలమానెపల్లిలో..

ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీలు పాల్గొన్నారు.


పెంచికల్‌పేట్: తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ సిబ్బంది కొనసాగిస్తున్న నిరవధిక దీక్షకు గురువారం పెంచికల్‌పేట్ బీఎస్పీ మండల అధ్యక్షుడు దేవాజీ మద్దతు తెలిపారు. నాయకులు పాగిడె ఆశన్న, రవికుమార్, వినోద్, మొండి తదితరులు పాల్గొన్నారు.

చింతలమానెపల్లి: ఎంపీడీవో కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు వర్షంలోనూ సమ్మె కొనసాగించారు. కార్యాలయం ప్రాంగణంలో బతుకమ్మ ఆటలాడుతూ నిరసన తెలిపారు. పొలాల అమావాస్య పండుగ ఉండడంతో పండుగను సమ్మె నిర్వహిస్తున్న చోటనే నిర్వహించుకున్నారు. అంగన్‌వాడీల మండల నాయకురాలు శ్రీలత, తదితరులు ఉన్నారు.

దహెగాం: అంగన్‌వాడీల సమ్మెకు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు త్రివేణి, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్ మద్దతు తెలిపారు. అదేవిధంగా బుధవారం సమ్మె టెంట్ వద్ద ఫ్లెక్సీలను తొలగించిన దేవేందర్‌పై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తలు వజ్రమ్మ,

ఎడతెరిపి లేని వర్షం

దహెగాం: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో బుధవారం మధ్యాహ్నం నుంచి గురువారం వరకు ఎడతెరపి లేకుండా వర్షం కురిసింది. పొలాల అమావాస్య పండుగను నేపథ్యంలో వర్షం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అధిక



వర్షాల వల్ల పత్తి పంటకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

తాగునీటికి ఇబ్బంది

ఆసిఫాబాద్‌రూరల్: మా గ్రామంలో మంచి నీరు లేక ఇబ్బందులు పడుతున్నామని అంకుసాపూర్ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అంకుసాపూర్ ఎస్సీ కాలనీలో గురువారం మహిళలు నీటి బిందెలతో నిరసన వ్యక్తం చేశారు.

‘అతిథి’కి ఆదరణ కరువు

- నిజాం కాలం నాటి విశ్రాంతి భవనం
- మరమ్మతు లేక శిథిలావస్థకు
- పాలకులు, అధికారుల నిర్లక్ష్యం



శిథిలావస్థకు చేరిన ఆర్‌అండ్‌బీ విశ్రాంతి భవనం

రెబ్బెన: నిజాం కాలం నాటి నుంచి ప్రముఖులు, అతిథులకు విడిది సౌకర్యం కల్పించిన చోటది. మండల కేంద్రంలో ఆ పురాతన కట్టడాన్ని పాలకులు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో ఆర్‌అండ్‌బీ విశ్రాంతి భవనం శిథిలావస్థకు చేరింది. ప్రముఖులు, ప్రజాప్రతినిధులు విడిది చేసేందుకు వసతి సౌకర్యం లేకుండా పోయింది.

1932లో భవన నిర్మాణం

నిజాం కాలంలో ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంగా ఉండగా పరిపాలనా కార్యక్రమాలను నిజాం ప్రభువు హైదరాబాద్ నుంచి పర్యవేక్షించేవారు. పాలన పరమైన కార్యకలాపాలు పరిశీలించేందుకు అధికారులు రైలుమార్గం ద్వారా ఆసిఫాబాద్ రోడ్డు రైల్వే స్టేషన్(రెబ్బెన మండల కేంద్రం ఉన్న రైల్వే స్టేషన్)లో దిగి వెళ్లేవారు. అయితే దూరప్రాంతం నుంచి ప్రయాణాలు సాగించడంతో ఆలసిపోయిన అధికారులు, ప్రముఖులు విశ్రాంతి తీసుకునేందుకు వీలుగా రెబ్బెనలో విశ్రాంతి భవనాన్ని 1932లో నిర్మించారు. అప్పటి నుంచి ఎంతోమంది అందులో సేద తీరేవారు. నిజాం కాలం ముగిశాక ఈ భవనం బాధ్యతను ఆర్‌అండ్‌బీ శాఖ తీసుకుంది. ప్రత్యేకంగా ఒక సిబ్బందిని నియమించింది. ఏదైనా ప్రభుత్వ కార్యక్రమానికి, ఇతర పనుల నిమిత్తం మండలానికి వచ్చిన వారు ఈ భవనంలో సేద తీరి.. తమ కార్యక్రమాలకు హాజరయ్యేవారు.

మరమ్మతులు చేపట్టాలి



విశ్రాంతి భవనానికి వెంటనే మరమ్మతు చేపట్టి నిజాం కాలం నాటి భవనాన్ని కాపాడాలి. ఒకప్పుడు ఏ కార్యక్రమం జరిగిన ముఖ్య అతిథులు ఈ భవనంలోనే కాసేపు సేద తీరి కార్యక్రమాలకు హాజరయ్యేవారు.
– దుర్గం రవీందర్, సీపీఐ మండల కార్యదర్శి

గాలికి వదిలేశారు



విశ్రాంతి భవనాన్ని పాలకులు, అధికారులు గాలికి వదిలేసి నిర్లక్ష్యం చేశారు. ఫలితంగా ఈ భవనం కూలిపోయే దశకు చేరుకుంది. ఎండాకాలంలోనూ విశ్రాంతి భవనంలో చల్లగా ఉండేది. శిథిలావస్థకు చేరిన భవనానికి మరమ్మతు చేపట్టాలి. – ఇగురపు సంజీవ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి

శిథిలావస్థకు చేరి..

నిజాం కాలం నాటి విశ్రాంతి భవనాన్ని పట్టించుకోకపోవడంతో శిథిలావస్థకు చేరుకుంది. ఈ భవనంలో రెండు పడక గదులు అందుబాటులో ఉన్నాయి. అయితే కాలక్రమేణా భవనం పాతదై పోగా మరమ్మతు పనులు చేపట్టకపోవటంతో శిథిలావస్థకు చేరింది. మండు వేసవిలోనూ ఎలాంటి ఏసీలు లేకున్నా చల్లగా ఉండేలా ఈ భవనాన్ని నిర్మించారు. ఆర్‌అండ్‌బీ అధికారుల నిర్లక్ష్యంతో ఈ భవనం కళావిహీనంగా మారిపోయింది.

వైద్య కళాశాల ప్రారంభోత్సవ ఏర్పాట్లు పరిశీలన

ఆసిఫాబాద్: అంకుసాపూర్ శివారులో నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాల సీఎం చేతుల మీదుగా ప్రారంభించనున్న నేపథ్యంలో ఎమ్మెల్యే ఆత్రం సక్కు గురువారం ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన పదవీ కాలంలో వైద్య కళాశాల ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ నాగార్జున చారి, ఎంపీపీ మల్లికార్జున్, రెబ్బెన జెడ్పీటీసీ సంతోశ్, సింగిల్‌విండో చైర్మన్ సంజీవ్, శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.


నేడు ఉచిత వైద్యశిబిరం

కాగజ్‌నగర్‌రూరల్: ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పాల్వాయి పురుషోత్తమరావు 24వ వర్ధంతిని పురస్కరించుకుని కడంబాలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు డాక్టర్ పాల్వాయి హరీశ్‌బాబు తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే ఈ శిబిరంలో వైద్యులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రేపు కాంగ్రెస్ బైక్‌ర్యాలీ

ఆసిఫాబాద్: మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ స్క్రీనింగ్ కమిటీ సభ్యుడు ప్రేంసాగర్‌రావు శనివారం జిల్లా కేంద్రానికి రానున్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు టీపీసీసీ సభ్యుడు డాక్టర్ గణేశ్ రాథోడ్ ఓ ప్రకటనలో తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

వైద్యులకు సన్మానం



సన్మానిస్తున్న అసోసియేషన్ సభ్యులు

కాగజ్‌నగర్‌టౌన్: ఎక్స్ సర్వీస్‌మెన్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.శివ ఆధ్వర్యంలో పట్టణంలోని కిమ్స్ ఆస్పత్రిలో గురువారం డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, డాక్టర్ హరీశ్‌బాబులను ఆయన నివాసంలో వేర్వేరుగా సన్మానించారు. అసోసియేషన్ సభ్యులు, వారి కుటుంబ సభ్యులు కిమ్స్, ప్రజాలైఫ్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకుంటే బిల్లులో 50 శాతం రాయితీ కల్పించేందుకు ఒప్పుకున్నట్లు తెలిపారు. అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పాపయ్య, ప్రధాన కార్యదర్శి సునీల్ మండల్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ వినాయక చాప్లె, జాయింట్ సెక్రెటరీ రమకాంత్ యాదవ్, ట్రెజరర్ శివప్రసాద్, దిలీప్ సర్కార్, రాజేశ్ గోష్, తారపద మండల్, శివపద మండల్, అజయ్